క్లుప్తంగా

హెచ్చరిక బోర్డు చించివేత



రెండోసారి ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

సంతబొమ్మాళి: బోరుభద్రలో నిబంధనలకు విరుద్ధం వేసిన లేఅవుట్‌లో పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరికబోర్డు ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి చించివేశారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి వినోద్ వేరొక బోర్డును మంగళవారం ఏర్పాటు చేశారు. గతంలో రియాల్టర్‌కి నోటీసులు ఇచ్చినా పట్టించుకోకుండా లేఅవుట్‌లో పనులు కొనసాగించడంపై రెండోసారి కూడా నోటీసులు జారీ చేసినట్టు కార్యదర్శి వినోద్ తెలిపారు.

డాక్టర్ రెడ్డీస్ సేవలు అభినందనీయం



రోగులకు కిట్లను అందజేస్తున్న అనురాధ

కోటబొమ్మాళి: డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారు రోగులకు చేస్తున్న సేవలు అభినందనీయమని అదనపు డీఎంహెచ్‌వో ఎస్.అనురాధ అన్నారు. కోటబొమ్మాళి ఏరియా ఆస్పత్రిలోని క్షయవ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకూ డాక్టర్ రెడ్డీస్ సంస్థ 595 మంది టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లు, మందులను పంపిణీ చేశారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి బి.సురేష్, సీహెచ్‌సీ వైద్యులు లావణ్య, టీబీ సూపర్‌వైజర్లు పి.వి.ప్రసాద్, ఉమా పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల అందజేత



పట్టాలను అందజేస్తున్న రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: అర్హులందరికీ సంక్షేమ పథకాలను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా అందజేస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బెల్లుపడ 12, 13 వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న 12 మందికి 90 రోజుల్లోనే ఇంటిస్థలాలు మంజూరయ్యాయి. దీంతో ఇంటి పట్టాలను లబ్ధిదారులకు చైర్‌పర్సన్ రాజలక్ష్మి మంగళవారం అందజేశారు. లబ్ధిదారులకు కొళిగాం రోడ్డులోని 197 సర్వేనంబర్‌లో ఇంటి స్థలాలను కేటాయించినట్టు చైర్‌పర్సన్ తెలిపారు. సకాలంలో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, నాయకులు బుడ్డెపు త్రినాథ్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

మంత్రిని కలిసిన దువ్వాడ వాణి



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దువ్వాడ వాణి

కాశీబుగ్గ: మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును పలాసలోని తన క్యాంపు కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి మంగళవారం రాత్రి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమె వెంట పలువురు నాయకులున్నారు.

వేడుకగా ఆవేటి సంబరాలు

పలాస/కాశీబుగ్గ: బొడ్డపాడు గ్రామానికి చెందిన గౌరెల కాపరులు ఆవేటి సంబరాలను మంగళవారం వేడుకగా జరుపుకున్నారు. ఏటా తొలకరి సీజన్ ప్రారంభమయ్యే సమయంలో సంబరాలను జరుపుకుని అడవి తల్లికి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా మొక్కులు చెల్లించుకున్నారు. పెద్ద కోనారి కిక్కర అప్పలస్వామి మందలో సంబరాన్ని నిర్వహించారు. రైతులు బాగుండాలని, సకాలంలో వర్షాలు పడాలని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అడవమ్మకు, గొడోరమ్మకు, కాళమ్మతల్లికి ఏటలిచ్చి నైవేద్యాన్ని సమర్పించారు. కార్యక్రమంలో పెద్ద కోనారి కిక్కర అప్పలస్వామి, మద్దిల వల్లయ్య, లత్సయ్య, మల్లేశు, గిరి, కిరణ్, తులసిరావు, తాతారావు, రామయ్య, నారాయణ పాల్గొన్నారు.

స్టైఫండ్ విడుదలపై న్యాయవాదుల హర్షం

కాశీబుగ్గ: ప్రభుత్వం 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జూనియర్ న్యాయవాదులకు మొదటి విడత వైఎస్సార్ లా నేస్తం స్టైఫండ్ విడుదల చేయడంపై పలాస జూనియర్ సివిల్ కోర్టు వద్ద న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. న్యాయవాదులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలిపారు. శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేశ్వరరావు, పలాస ఏజీపీ కొమరం దేవరాజు, పలాస బార్ లీగల్‌సెల్ అధ్యక్షుడు ఎస్.పి.రమణ, ఉపాధ్యక్షురాలు ఆర్.శాంతికుమారి, సెక్రటరీ ప్రభాకర్, అడ్వకేట్ బి.కె.ఆర్.పి.పట్నాయక్ పాల్గొన్నారు.

అర్హులకు ఆపద్బాంధవు 'జగనన్న సురక్ష'

- ఎమ్మెల్సీ నర్తు రామారావు



ఇచ్ఛాపురం రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామారావు

ఇచ్ఛాపురం రూరల్: అర్హత ఉండి కూడా సంక్షేమ సేవలు పొందని వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ఆపద్బాంధవు వంటిదని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. స్థానిక మండల కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అన్ని రకాల సేవలను ఇంటి ముంగిటకే చేర్చే విధంగా జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అందిస్తారని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహన్‌రెడ్డి పాలనపై రాష్ట్ర ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. సంక్షేమాన్ని చూసి ఓర్వలేని నారా లోకేశ్, పవన్ కల్యాణ్‌లు సినిమా డైలాగ్‌లతో ప్రజల్ని మభ్య పెట్టాలని చూస్తున్నారని.. అయితే వారి మాటలను నమ్మేస్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విజయాన్ని అందించడం ఖాయమన్నారు. సమావేశంలో ఎంపీపీ బోర పుష్ప, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, సర్పంచ్ లిట్టు పాడీ, బాకి లక్ష్మీనారాయణ, రంగాల జానీ రెడ్డి, రాపంత్ని చిట్టిబాబు, కాళ్ల నారాయణ, ఉదయ్ బెహరాలు ఉన్నారు.

లబ్ధిదారులకు న్యాయం చేయడం కోసమే..

కవిటి: లబ్ధిదారులకు శతశాతం న్యాయం చేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశమని తహసీల్దార్ పి.శేఖర్ అన్నారు. రాజపురం–2 గ్రామ సచివాలయంలో బీఎల్‌వో బడే అశోక్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై గ్రామ వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. 11 అంశాలకు సంబంధించి ఇంటింటినిసందర్శించి ప్రజలకు కావాల్సిన అంశాల్ని గుర్తించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో పీఏసీఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

చాలా ఉపయోగాలు..

ఇచ్ఛాపురం: జగనన్న సురక్ష కార్యక్రమంతో చాలా ఉపయోగాలు ఉన్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. పురపాలక సంఘం పరిధి బెల్లుపడ 12, 13 వార్డు సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన ముఖ్యసేవలను మరింత వేగంగా, మరింత చేరువ చేయాలనే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవసరమైన 11 రకాల సేవలకు సంబంధించిన సర్టిఫికెట్లను ఉచితంగా.. వేగంగా పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంపై వలంటీర్లందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. సమావేశంలో ఎంఎల్‌వో సందీప్, వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, నాయకులు బుడ్డెపు త్రినాథ్, నీలాపు ఢిల్లీ, సచివాలయ సిబ్బంది వలంటీర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం:ఆర్డీవో సీతారామమూర్తి

వజ్రపుకొత్తూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం పటిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో 11 రకాల సేవలు ఉచితంగా అందించడంతో పాటు పలు సమస్యలు పరిష్కారం కానున్నాయని పలాస ఆర్డీవో సీతారామమూర్తి అన్నారు. డోకులపాడు, నువ్వలరేవు గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ బి.అప్పలస్వామి, ఎంపీడీవో ఈశ్వరమ్మ, సర్పంచ్ వడ్డి సరిత, ఎంపీటీసీ సభ్యురాలు కొయిరి భాగ్యలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు కర్ణాకర్, కె.ఢిల్లేశ్వరరావు ఉన్నారు.



సోంపేట: మాట్లాడుతున్న శ్రీకృష్ణ

సోంపేట: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని మండల జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ అన్నారు. పలాసపురం, మామిడిపల్లి సచివాలయాల పరిధిలోని సిబ్బంది, గ్రామ వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లకు అవగాహన కల్పించారు. జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, పలాసపురం, మామిడిపల్లి సర్పంచ్‌లు తడక జోగారావు, పాతిన శేషగిరి, ఎంఎల్‌వో సోమేశ్వరరావు పాల్గొన్నారు.



కవిటి: సమావేశంలో మాట్లాడుతున్న శేఖర్



ఇచ్ఛాపురం: మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి



వజ్రపుకొత్తూరు రూరల్: డోకులపాడులో అవగాహన కల్పిస్తున్న సీతారామమూర్తి

సరస్వతీ పుత్రుడికి చింతామణిట్రస్టు భరోసా

కవిటి: విద్యార్థి చదువుకు సాయం చేసేందుకు చింతామణి అమ్మవారి ట్రస్టు ముందుకొచ్చింది. 'సాయం కోసం సరస్వతీ పుత్రుడు' శీర్షికన ఈ నెల 23వ తేదీన 'సాక్షి' దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి మంచి స్పందన లభించింది.

సాక్షి ఎఫెక్ట్...

ఇందులో భాగంగా హైదరాబాద్‌కు చెందిన చింతామణి అమ్మవారి ట్రస్టు అధినేతలు ఇందిరాదేవి, మణికుమార్‌లు స్పందించారు. తమసంస్థ తరపున విద్యార్థి గంటా కోదండరావు ఐఐటీ ఇంజినీరింగ్ చదువుకు తమవంతుగా సాయాన్ని అందించేందుకు భరోసా ఇచ్చారు. ఈ మేరకు కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కోఆప్షన్ సభ్యుడు పాండవ చంద్రశేఖర్‌లతో విద్యార్థి స్థితిపై ఆరాతీశారు. నాలుగేళ్లలో.. ఎనిమిది సెమిస్టర్లకు సంబంధించిన ఫీజు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని చంద్రశేఖర్ ద్వారా సమాచారాన్ని అందించారు. ఈ సందర్భంగా చింతామణి ట్రస్టు అధినేతలు ఇందిరాదేవి, మణికుమార్‌ల ఉదారతను ఉపాధ్యాయులు పొల్లాయి వాసుదేవరావు, నెయ్యిల విశ్వనాథం,కర్రి కూర్మయ్య, కొత్త పాలెం గ్రామస్తులు కె.తాతారావు కృతజ్ఞతలు తెలియజేశారు.



జేఈఈ ర్యాంకర్ కోదండరావును అభినందిస్తున్న మండల కోఆప్షన్‌సభ్యుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు

నియామక పత్రం అందజేత

కంచిలి: జాడుపూడి గ్రామ ఉపాధిహామీ పథకం క్షేత్ర సహాయకుడిగా బసవ చిరంజీవి ఎంపికయ్యారు. ఈయనకు నియామక పత్రాన్ని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి మంగళవారం అందజేశారు.

సక్రమంగా విధులు నిర్వహించాలి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న పగడాలమ్మ

మందస: ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించి విద్యాలయాలకు మంచిపేరు తీసుకురావాలని డిప్యూటీ ఈవో గార పగడాలమ్మ అన్నారు. పొత్తంగి–సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మంగళవారం సందర్శించారు. ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పలాస ఎంఈవో సీహెచ్ శ్రీనివాసరావు, హెచ్‌ఎం నగిరి తారకేశ్వరరావు, ఉపాధ్యాయులు శిస్టు సోమనాథ్, దువ్వు వైకుంఠరావు, కామేశ్వరరావు, సింహాచలపతి పాల్గొన్నారు.

నీటి సౌకర్యానికి ప్రాధాన్యం



బోర్ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న దేవదాస్‌రెడ్డి

కంచిలి: అన్ని గ్రామాల్లో మంచినీటి సౌకర్యానికి ప్రాధాన్యమిస్తున్నట్లు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి చెప్పారు. మఠం సరియాపల్లి, రేఖాదేవిపురం, అర్జునాపురం గ్రామాల్లో బోర్ల ఏర్పాటుకు మండల పరిషత్ నిధులు లక్ష రూపాయల చొప్పున కేటాయించారు. ఈ మొత్తంతో ఏర్పాటు చేయనున్న బోర్ల పనులకు మంగళవారం భూమిపూజ చేసి బోర్ డ్రిలింగ్ ప్రారంభించారు. అలాగే మఠం సరియాపల్లి గ్రామంలోని బాలుర బీసీ వసతి గృహంలో నీటి కొరత ఉందని సమాచారం అందిన వెంటనే ఎంపీపీ దేవదాస్‌రెడ్డి తక్షణమే స్పందించారు. మంగళవారం హాస్టల్‌ను సందర్శించి పరిశీలించారు. మండల పరిషత్ నిధులతో కొత్త బోరు ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, సర్పంచ్ కొణపల సురేష్, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం తదితరులున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

టెక్కలి: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కె.కొత్తూరు పీహెచ్‌సీ వైద్యురాలు ఎస్.గాయత్రి సూచించారు. టెక్కలి–2 గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమీప ప్రాంతాలకు చెందిన 153 మందికి వైద్య పరీక్షలు చేశారు. 50 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కాశీబుగ్గ: మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని చైర్మన్ బళ్ల గిరిబాబు అన్నారు. 12వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.7 లక్షలు, 13వ వార్డు పరిధిలో మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులు రూ.7 లక్షలు వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వార్డుల్లో రోడ్లు, కాలువల నిర్మాణం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, పలాస ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీ శంకర్, కౌన్సిలర్లు పోతనపల్లి ఉమాకుమారి, హరి, బెల్లాల శ్రీనివాసరావు, పప్పల ప్రసాద్, సనపల సింహాచలం, గుజ్జు జోగారావు, మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్, మున్సిపల్ ఏఈఈ అవినాష్ పాల్గొన్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న గిరిబాబు

30న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ఈ నెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. చైర్మన్ బళ్ల గిరిబాబు అధ్యక్షతన జరగనున్న సమావేశానికి సభ్యులంతా విధిగా హాజరు కావాలన్నారు.

విద్యార్థినికి అభినందనలు

సోంపేట: పలాసపురం ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని పి.నిర్మిత అత్యధిక మార్కులతో పాసైంది. దీంతో ఆమెను జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, సర్పంచ్ జోగారావు పాఠశాల ఆవరణలో మంగళవారం అభినందించి ఐదు వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా అమ్మ ఒడి పథకం ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయుడు బల్ల హరిక్రిష్ణ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బీన కృష్ణారావు పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడాలి

కాశీబుగ్గ: కరెంటును పొదుపుగా వాడాలని విద్యుత్‌శాఖ డీఈ జి.ప్రసాద్ అన్నారు. స్థానిక జీడి పారిశ్రామికవాడను మంగళవారం సందర్శించి వ్యాపారులతో మాట్లాడారు. విద్యుత్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవాడకు డెడికేటర్ ఫీడర్ మంజూరు చేయాలని వ్యాపారులు కోరగా డీఈ సానుకూలంగా స్పందించారు. పారిశ్రామికవాడ అధ్యక్షుడు మల్లా రామేశ్వరరావు, ఉపాధ్యక్షులు తాళాసు శ్రీను, ఎరుకోలా సుధాకర్, కొంచాడ విజయ్ ఉన్నారు.

అమ్మవారి సేవలోఎమ్మెల్సీ

ఇచ్ఛాపురం రూరల్: బెన్నుగానిపేట గ్రామదేవత మా అంబికా దేవి ఆలయ పునః ప్రతిష్ఠ సందర్భంగా అమ్మవారిని ఎమ్మెల్సీ నర్తు రామారావు మంగళవారం దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. ఆయన వెంట రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, కారంగి మోహనరావు, చాట్ల తులసీదాసురెడ్డి ఉన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న రామారావు, తదితరులు

అర్హులందరికీ సంక్షేమం చేరువ



బెల్లుపటియాలో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



చిన్నారికి అన్నప్రాసన చేస్తూ..

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- బెల్లుపటియాలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

మందస: అర్హులందరికీ సంక్షేమ పథకాలను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేరువ చేస్తోందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. బెల్లుపటియా, హన్నాళి, సిద్ధిగాం గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని సర్పంచ్ అగ్గున్న రమణమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నవరత్న పథకాలను అర్హులందరికీ వర్తింపజేస్తున్నామన్నారు. సాంకేతిక కారణాలతో అందని వారికి అధికారులతో చర్చించి, సమస్యలను పరిష్కరించి అందజేస్తున్నామన్నారు. నాలుగేళ్లల్లో ప్రజలతో మమేకమై, సుపరిపాలన అందించామన్నారు. కుల, మత, రాజకీయ, వర్గాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అభివృద్ధిని అందిస్తున్నామన్నారు. అర్హులకు పథకాలు అందకపోతే స్వయంగా తనకు చెప్పాలని సూచించారు. ప్రతిపక్షాలు ఇస్తున్న హామీలను, చేస్తున్న ఆరోపణలు నమ్మవద్దని హితవు పలికారు. గతంలో కంటే ఈ ప్రాంతీయుల జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. గిరిజన ప్రాంతాల్లో పండుతున్న పంటలకు ప్రభుత్వం మార్కెటింగ్ కల్పిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను ప్రారంభించి చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం బెల్లుపటియా వద్ద ప్రమాదకరంగా మారిన మహేంద్రతనయ నదిపై కల్వర్టును పరిశీలించారు. కల్వర్టు స్థానంలో బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నూతనంగా నిర్మించిన సచివాలయ, విశ్రాంత భవనాలను ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రంలో రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. అంతకు సిద్ధిగాంలో జగనన్న లేఅవుట్‌లో ఓ లబ్ధిదారుని ఇంటిని ప్రారంభించారు. ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీలు సీర ప్రసాద్, కొర్నాని ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు అందాల శేషగిరిరావు, బాలిగాం పీఏసీఎస్ చైర్మన్ సాత్ర ఢిల్లేశ్వరరావు, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ సనపల కామేశ్వరరావు, సచివాలయాల కన్వీనర్ చింతాడ గణపతి, సిద్ధిగాం, హన్నాళి సర్పంచ్‌లు గున్న రమణ, అనసూయచౌదరి, ఎంపీటీసీ సభ్యురాలు సుశీలమల్లిక్, క్లస్టర్ ఇన్‌చార్జిలు సర్పంచ్ దల్లి జానకీరావురెడ్డి, సురేష్‌కుమార్‌పాణిగ్రాహి, గిరిజన నాయకుడు సవర నీలకంఠం, తహసీల్దార్ బడే పాపారావు, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, వ్యవసాయాధికారి నాగరాజు, ఏఈలు కణితి కృష్ణారావు, గార రామ్మోహనరావు, జి.ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి

పలాస: రేగులపాడు ఆఫ్‌షోర్ నిర్వాసితుల కోసం ఆరేళ్ల క్రితం రామక్రిష్ణాపురం వద్ద నిర్మించిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఎం జిల్లా నాయకులు కోరారు. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు కె.మోహనరావు, ఎస్.గణపతి తదితరులు మంగళవారం కాలనీని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. సదుపాయాలు లేకపోవడవంతో అక్కడ ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారన్నారు. శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, అంగన్‌వాడీ కేంద్రం, సామాజిక భవనం, కల్యాణ మండపం ఏర్పాటు చేయాలన్నారు. మంచినీటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. స్థానిక నాయకులు నీలయ్య, కృష్ణమూర్తి ఉన్నారు.

ఇంటింటికీ సంక్షేమం చేరువ

- వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి
- తర్లిపేట సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



బొడ్డపాడులో సంక్షేమాన్ని వివరిస్తున్న దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను చేరువ చేస్తోందని టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమానంగా చూస్తున్నారన్నారు. తర్లిపేట గ్రామ సచివాలయం పరిధిలోని జియ్యన్నపేట, బొడ్డపాడు, నారాయణపురం గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని తెలియజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీ, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు,స సర్పంచ్‌లు బలగ సూర్యారావు, బొనే ఎల్లయ్య, బొడ్డు వెంకటరమణ, కాళ్ల సంజీవరావు, బమ్మిడి గణపతి, ఎస్.వి.రమణ, బమ్మిడి శ్రీనివాసరావు, తోట సింహాచలం, మెట్టు వాసు, ఎ.సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు సంపతిరావు రాఘవరావు, సర్పంచ్‌లు నూక సత్యరాజ్, గురువెల్లి కేశవరావు, నేతింటి అప్పలస్వామి, మెట్ట శాంతారావు పాల్గొన్నారు.

బీఎల్‌వోలదే ఓటుహక్కు నమోదు బాధ్యత

- టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి



సమీక్షిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి

కోటబొమ్మాళి: అర్హులందరూ ఓటు హక్కు నమోదు చేసుకునేలా చూసే బాధ్యత బీఎల్‌వోలదేనని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. కోటబొమ్మాళి తహసీల్దార్ కార్యాలయంలో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల తహసీల్దార్లు, బీఎల్‌వోలతో ఓటరు నమోదు, చిరునామా మార్పు, సవరణలపై మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆన్‌లైనలో వచ్చిన దరఖాస్తులను సకాలంలో విచారణచేసి ఓటు హక్కు కల్పించాలని ఆదేశించారు. సొంత ఇల్లు లేని వారికి కూడా ఓటు హక్కు కల్పించాలని సూచించారు. సమావేశంలో ఎన్నికల డీటీ అనిల్‌కుమార్, తహసీల్దార్లు జామి ఈశ్వరమ్మ, చలమయ్య, ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, సీఎస్‌డీటీ కె.రాము పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత



విద్యార్థులకు ప్రశంసా పపత్రాలను అందజేస్తున్న దృశ్యం

మందస: సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను నాయకులు సత్కరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన మల్లారెడ్డి యుగంధర్, పిట్ట ఈశ్వరి, యానాది సతీష్‌చంద్రలకు నగదు, మెడల్, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సొండిపూడి సర్పంచ్ చిచ్చుల నళినీ, ఎంపీటీసీ సభ్యురాలు దద్ద దమయంతి మాట్లాడుతూ.. విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీహెచ్ శ్రీనివాసరావు, దద్ద కిరణ్‌కుమార్, హెచ్‌ఎం ఎస్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి సాయం

వజ్రపుకొత్తూరు రూరల్: బైపల్లి గ్రామానికి చెందిన చిన్నారి కొర్లపు ఆధ్య క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోంది. తల్లిదండ్రులు హారిక, ఢిల్లీరావు కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. చిన్నారి వైద్యానికి ఇబ్బందులు పడుతున్నట్టు విషయం తెలుసుకున్న ఉద్దానం హెల్పింగ్ సొసైటీ ప్రతినిధులు అండగా నిలవాలని భావించి రూ. 20 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని చిన్నారి తల్లిదండ్రులకు మంగళవారం అందజేశారు. సొసైటీ ప్రతినిధులు చంటి, సంతోష్, క్రాంతి, మోహన్, ఉష, జోగారావు ఉన్నారు.

ప్రజల సహకారంతో సంపూర్ణ పారిశుద్ధ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రజల సహకారంతోనే సంపూర్ణ పారిశుద్ధ్యం సాధ్యమని టెక్కలి డివిజన్ పంచాయతీ అధికారి ఐ.రమణ అన్నారు. అక్కుపల్లిలో మంగళవారం పర్యటించి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. ఈఓపీఆర్డీ తిరుమలరావు, పంచాయితీ కార్యదర్శి వెంకటస్వామి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జగదీష్ ఉన్నారు.



సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో రమణ